RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
PRESS
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫొటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం 9391832673

RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :110 | బుధవారం ఆగస్ట్ 12, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి
- నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలి
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు
- సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్
- ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయాలు



నిషేధిత ఆస్తుల పిఓబి / 22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్దంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే-అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేజి 2లో ▶

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

### పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి



- మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ - చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండర్ పక్రియ ప్రారంభించాలని సూచించారు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పేజి 2లో ▶

## ఆగస్టు 12న సంపూర్ణ సూర్యగ్రహణం..

### మన దగ్గర ప్రభావం ఉంటుందా?




ఆగస్టు 12న (బుధవారం) అరుదైన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది. ఇదే రోజు ఆషాఢ బహుళ అమావాస్య (చుక్కల అమావాస్య) కూడా కావడం విశేషం. ఈ గ్రహణం భారతదేశంలో కనిపించకపోయినా, ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రత్యక్షమవుతుంది. అందువల్ల ఈ గ్రహణానికి సంబంధించిన శాస్త్రీయ, ధార్మిక, జ్యోతిషపరమైన అంశాలను తెలుసుకోవడం అవసరం. పేజి 2లో ▶

## మీతో ఉన్నది ఎవరు..?:

### రాహుల్ హాలిడే పిక్‌పై కేంద్రమంత్రి వ్యాఖ్యలు



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాలిడే ఫొటోపై భాజపా నేత విమర్శలు చేశారు. వాటిని హస్తం పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆ హాలిడే ఫోటోలో రాహుల్ గాంధీ ఒక బోట్‌లో కూర్చొని ఉన్నారు. ఆయన పక్కన ఒక బాలుడు, మహిళ కనిపిస్తున్నారు. దానిని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేసి, అనుచిత వ్యాఖ్యలు చేశారు. పేజి 2లో ▶

## ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు: మంత్రి శ్రీధర్‌బాబు

- సీఎం రేవంత్ సోదరులకు టెసరాట్ సంస్థతో సంబంధం లేదు
- బీఆర్ఎస్ హయాంలో ఎకరం రూ.90 లక్షలు కాగా.. ఇప్పుడు రూ.1.5 కోట్లు
- బోర్డు నిర్ణయించిన ధర కంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదు
- 32 దరఖాస్తుల్లో టెసరాట్ ఒకటి మాత్రమే
- నిబంధనల ప్రకారమే భూ కేటాయింపులు జరిగాయి

హైదరాబాద్: టెసరాట్ సంస్థకు భూ కేటాయింపుల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సీఎం సోదరులకు భూ కేటాయింపులు చేశారంటూ ఆయన అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో శ్రీధర్‌బాబు మాట్లాడారు. "బీఆర్ఎస్ హయాంలో ఎకరం రూ. 90లక్షలకు ఇస్తే.. మేం రూ.కోటిన్నరకు ఇచ్చాం. బోర్డు డిసైడ్ చేసిన దానికంటే రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదు. 32 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో ఒకటి టెసరాట్ కంపెనీ. నిబంధనల ప్రకారమే కేటాయింపులు జరిగాయి. పేజి 2లో ▶



## రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్దపెద్ద కంపెనీలకు యజమానులా?: కేటీఆర్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులంతా పెద్ద పెద్ద కంపెనీలకు యజమానుల వుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒక్క ఉద్యోగి కూడా లేకుండా కొత్తకొత్త కంపెనీలు ఏర్పాటుచేస్తున్నారని విమర్శించారు. "సీఎం సోదరులు చిన్నచిన్న ఇంటి అడ్రస్‌లతో పెద్దపెద్ద కంపెనీలు రిజిస్ట్రేషన్ చేయించారు. అలాంటి ఊరుపేరు లేని కంపెనీలకు రాష్ట్రప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన 5 ఎకరాల భూమి కేటాయించింది. అనుముల కొండల్‌రెడ్డి టెసరాక్ కంపెనీ ఛైర్మన్ అని లింక్‌డిన్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నారు. సీఎం మరో సోదరుడు జగదీశ్‌రెడ్డి కాంట్రాక్టులు చేసుకుంటున్నారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్టు ఇచ్చారు" అని కేటీఆర్ ఆరోపించారు.

## కనుల పండుగగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం



ఆదోని సాంస్కృతికం: ఆదోని పట్టణ శివారు కొండ గుహలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవం మంగళవారం కనులపండుగ జరిగింది. ఆషాఢ మాసం ఆఖరి మంగళవారం పురస్కరించుకుని ఆలయంలో వెలిసిన అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకు పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి బోనాలు టెంకాయలు సమర్పించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివస్తున్నారు.

## అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు లైన్ క్లియర్..

### పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు




అమరావతి: ఏపీ రాజధాని అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు అడ్డంకులు తొలగాయి. రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్ట నిబంధనలను అనుసరించలేదని.. భూసేకరణ నోటిఫికేషన్, దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని పలువురు రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పేజి 2లో ▶

## ఆక్వారంగం చంద్రబాబు మానసపుత్రిక

- వైసిపి హయాంలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు
- పాలకొల్లు సభలో మంత్రి అచ్చన్నాయుడు



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజనా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు.ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు. పేజి 2లో ▶

## 'పర్సన్' అంటే పిల్లలే కాదు: మిస్సింగ్ కేసులపై సుప్రీం దిగ్భ్రాంతి



ఒక వ్యక్తి తప్పిపోయారని సమాచారం అందగానే పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వయసు, లింగంతో సంబంధం లేకుండా అదృశ్యమైన వ్యక్తి విషయంలో తక్షణమే స్పందించాలని తేల్చిచెప్పింది. తాము గతంలో ఇచ్చిన ఆదేశాల్లో పేర్కొన్న 'పర్సన్' అనే పదం కేవలం పిల్లలకే పరిమితం కాదని తెలిపింది. తమ ఆదేశాలు పాటించని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ధిక్కార చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. పేజి 2లో ▶

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## అంతిమ పరిష్కారం.. 'నీట్' రద్దు!

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పేరుతో జెన్ జీ యువత, విద్యార్థులు ఇటీవల ఒక అపూర్వ నిరసన చేపట్టారు. ఆ ఆందోళన ఫలితంగా కాలవాహినిలో మరుగున పడిన వివిధ అంశాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. వాటిలో ఒకటి-- 'నీట్' రద్దు; మరొకటి-- 'విద్యను ఉమ్మడి జాబితా నుంచి తొలగించి రాష్ట్రాల జాబితాలోకి తిరిగి చేర్చడం'.

వైద్యవిద్యా కోర్సులు ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్‌లో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించే 'నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్' (నీట్)ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాటి నుంచీ అది వివాదాస్పదంగానే ఉన్నది. వైద్య విద్యలో శిక్షణ కోసం రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల వల్ల అనేక అక్రమాలు చోటుచేసుకోవడంతో పాటు విద్యార్థులపై విపరీతమైన ఆర్థిక భారం పడి, వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నందున జాతీయ స్థాయిలో ఒకే విధమైన ప్రవేశ పరీక్ష ఉండాలని కొందరు నిపుణులు సూచించారు. వైద్య విద్యలో ప్రవేశించడానికి అవసరమయ్యే అర్హతా పరీక్ష జాతీయ స్థాయిలో ఒకేవిధంగా ఉండాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) సైతం కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ సూచనల మేరకు కేంద్రం 2013లో వైద్య విద్యకు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష 'నీట్'ను ప్రవేశపెట్టింది. అయితే, అప్పటి నుంచి ఈ ఏడాది వరకు 5 సార్లు 'నీట్' నిర్వహణలో పలు అక్రమాలు సంభవించాయి. ఆ అవకతవకలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. వైద్య ప్రవేశ పరీక్షను పూర్తిగా రద్దు చేసి తిరిగి నిర్వహించిన సందర్భాలు... గతంలో 2015లో చాఖామీ విషయంలో, తాజాగా 2026లో నీట్ విషయంలో చోటుచేసుకున్నాయి. ఇది గమనార్హమైన వాస్తవం. 'నీట్'కు ప్రతి ఏటా హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య సగటున 21 లక్షలు ఉంటుండగా, వారిలో 11 నుంచి 13 లక్షల మంది దాకా అర్హత సాధిస్తున్నారు. వీరిలో కేవలం 1 లక్షా 10 వేల నుంచి 1 లక్షా 25 వేల మంది వరకూ ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులలో ప్రవేశం పొందుతున్నారు. అంటే, 'నీట్' రాసిన వారిలో సీట్లు పొందేవారి సంఖ్య కేవలం 6 శాతంగా మాత్రమే ఉంటోంది.

విధానపరంగా చూసినప్పుడు జాతీయ స్థాయిలో ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహించడం అన్నది సముచితంగా కనిపిస్తోంది. అయితే 'నీట్' నిర్వహణలో అనేక లోపాలు, వైరుధ్యాలు ఉన్నాయనేది ఒక వాస్తవం. లక్షలాది విద్యార్థుల జీవితాలతో ముడివడి ఉన్న 'నీట్'ను లోపరహితంగా నిర్వహించలేకపోవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోంది. ఈ ఏడాది (2026) 'నీట్' పరీక్ష రద్దు కావడంతో 12 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జీవితాన్ని పణంగా పెట్టి కష్టపడి చదివే విద్యార్థులకు పేపర్ లీకేజీ వంటి అక్రమాలు అశనిపాతంగా పరిణమిస్తున్నాయి. పరీక్ష రద్దు కావడంతో తీవ్రమైన మానసిక ఒత్తిడికిలోనై కుప్పకూలిపోతున్నారు. రెండోసారి ఫీజు లేకుండా పరీక్ష నిర్వహించినప్పటికీ.. అందుకు చాలామంది విద్యార్థులు సన్నద్ధం కాలేకపోవడం ఓ చేదు వాస్తవం.'నీట్'ను రద్దు చేయాలన్న డిమాండ్ ఊపందుకోవడానికి గల కారణాలను విశ్లేషిస్తే పరీక్షా పత్రాల లీకేజీలు, ఇతర అక్రమాల వంటివి మాత్రమే కాకుండా అసలు ఈ పరీక్షను నిర్వహిస్తున్న తీరే దేశ సమాఖ్య వ్యవస్థను సవాల్ చేసే విధంగా ఉండటం ప్రధానంగా కనిపిస్తోంది. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ దేశంలోని 22 భాషల్ని అధికారికంగా గుర్తించింది. అయితే ఆశ్చర్యకరంగా 'నీట్' ప్రశ్న పత్రం 13 భాషల్లో మాత్రమే ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించడానికే 'నీట్' అని చెప్పే కేంద్ర ప్రభుత్వం ఈ లోపాన్ని ఎలా సమర్థించుకుంటుంది? ఈ 13 భాషలలో ప్రవేశం లేని విద్యార్థులు తమకు రాని ఏదో ఒక భాషలో లేదా ఇంగ్లీషును ప్రత్యామ్నాయంగా ఎంచుకొని అందులో పరీక్ష రాయాలి. అంటే, 'నీట్'లో 9 భాషల విద్యార్థులకు ఎంత అన్యాయం జరుగుతుందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ సరిపోతుంది.

'నీట్'లో మరో కీలకమైన లోపం ఏమంటే ప్రశ్న పత్రాన్ని 'సీబీఎస్ఈ' సిలబస్‌ను ఆధారం చేసుకొని రూపొందిస్తున్నారు. విద్యార్థుల్లో అత్యధికులు తమ రాష్ట్రంలో అమలు చేసే రాష్ట్ర సిలబస్‌ను మాత్రమే చదువుతారు. అంటే, 'నీట్'కు హాజరవుతున్న సీబీఎస్ఈ సిలబస్ విద్యార్థులకు ఇతరుల కంటే అదనపు ప్రయోజనం ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'నీట్' రద్దు చేయాలని మొదటి నుంచీ పలు విధాలా పోరాటం చేస్తున్న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం '2021లో వైద్య విద్యా ప్రవేశాలపై ఆ జాతీయ ప్రవేశ పరీక్ష ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి 'ఏకే రాజన్' కమిటీని ఏర్పాటు చేసింది. కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందేవారికే 'నీట్'లో దాదాపు 90 శాతం సీట్లు లభిస్తున్నాయని, 'నీట్' అన్నది వేల కోట్ల రూపాయల విద్యా వ్యాపారానికి కేంద్ర బిందువుగా మారిందని, మెడికల్ డాక్టర్ కావాలనుకుంటున్న పేద, వెనుకబడిన వర్గాల హక్కులను, ప్రయోజనాలను ఇది కాలరాస్తోందని ఏకే రాజన్ కమిటీ నివేదిక వెల్లడించింది. మరి ఈ పరిస్థితుల్లో ఒక ప్రశ్న సహజంగానే సర్వత్రా చర్చకు వస్తోంది: 'విద్య అన్నది విద్యార్థి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడం కోసం నేర్చుకునేదా? లేక విజ్ఞానం, నైపుణ్యాలు సముపార్జించి, తద్వారా ఉపాధి పొందే మార్గంగా ఎంచుకునేదా?' 'నీట్' పరీక్ష లేనప్పుడు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వైద్య విద్యనభ్యసించి అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడి ప్రసిద్ధ వైద్యులుగా భారతీయులు ఎంతో పేరు గడించారని కొందరు గుర్తు చేస్తున్నారు. గల్ఫ్ దేశాలలో, ఇంగ్లాండ్‌లో ఉన్న వైద్యులలో 20శాతం మంది భారతీయులేనని గణాంకాలు తెలియజేస్తున్నాయి. అంతేకాదు, 'నీట్' మొదలయ్యాక గత కొన్నేళ్లుగా దేశంలో వైద్య విద్యనభ్యసించే విద్యార్థులలో తగిన ప్రమాణాలు లేవన్న విమర్శ కూడా వినిపిస్తోంది.

పలు రాష్ట్రాలు, ప్రత్యేకించి ఈశాన్య ప్రాంత రాష్ట్రాలతోపాటు ఆర్థికంగా వెనుకబడిన బిహార్, రాజస్థాన్ మొదలైనవి కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. ఈ రాష్ట్రాలపై ఆర్థిక భారం తగ్గించడం కోసమే కీలకమైన 'విద్య'ను రాష్ట్రాల జాబితా నుంచి తొలగించి 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలో చేర్చారు. అప్పటి నుంచి ఉన్నత విద్యను ప్రోత్సహించడానికి కేంద్రం ఇతోధికంగా రాష్ట్రాలకు నిధులు అందిస్తూ వస్తోంది. ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి కేంద్రం 'సర్వశిక్షా అభియాన్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది. అయితే, దేశంలో ప్రతి రాష్ట్రానికీ తమదైన ప్రత్యేక భాషా సంస్కృతులు ఉన్న నేపథ్యంలో స్థానిక అవసరాల రీత్యా అవసరమైన విద్యా వ్యవస్థను, విద్యా విధానాన్ని తమకు తాముగా రూపొందించుకునే స్వేచ్ఛ కోసం విద్యను రాష్ట్ర జాబితాకు బదలాయించాలని తమిళనాడు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఈ డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమైన సమాఖ్యవాద సూత్రాన్ని 'నీట్' ఉల్లంఘిస్తోందని ఆరోపిస్తూ, ఆ జాతీయ ప్రవేశ పరీక్ష రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం 2023 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విద్యా విషయమై నిర్ణయాలు తీసుకునే రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని 'నీట్' హరించివేస్తోందని కూడా ఆ పిటిషన్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా.. 'నీట్' పరీక్ష గ్రామీణ ప్రాంతాలు, రాష్ట్ర బోర్డు విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నది కనుక అది రాజ్యాంగ అధికరణ 14 (చట్టం ముందు అందరూ సమానులే) ప్రకారం సమానత్వ హక్కును ఉల్లంఘిస్తోందని కూడా ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసులో సుప్రీంకోర్టు ఇంకా తుది తీర్పు వెలువరించలేదు. కేంద్రం, రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడానికి రాజ్యాంగ అధికరణ 131 సుప్రీంకోర్టుకు అధికారాలు కల్పించింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్రాలకు అనుకూలంగా ఉండవచ్చనే అభిప్రాయం న్యాయ వ్యవస్థ వర్గాలలో వ్యక్తమవుతోంది. అమెరికాతోపాటు పలు దేశాలలో విద్యను స్థానిక ప్రభుత్వాలు, రాష్ట్రస్థాయి ప్రభుత్వాలే నిర్వహిస్తున్నాయి. ఫెడరల్ ప్రభుత్వాలు విద్యలో జోక్యం చేసుకోవు.మన దేశంలో కూడా విద్యను రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా నుంచి రాష్ట్ర జాబితాకు మార్చవలసిన అవసరమున్నది. దీనివల్ల రాష్ట్రాలు గతంలో వలే తమ సొంత విధానాలు, ప్రమాణాలను నిర్ణయించుకోవడానికి,

ఎడిటర్ చైతన్య

## 'పర్సన్' అంటే పిల్లలే కాదు: మిస్సింగ్ కేసులపై సుప్రీం దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
"పర్సన్ అనే పదం కేవలం పిల్లలకే వర్తిస్తుందని, పెద్దలకు కాదని కొన్ని రాష్ట్రాలు భావిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అది తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం. అది ఒక ఉద్దేశపూర్వక భ్రమ అని మేం భావిస్తున్నాం. మా గత ఉత్తర్వుల్లో ప్రస్తావించిన అంశాలు స్పష్టంగా ఉన్నాయి. 'వ్యక్తి' అనే పదానికి వయసు, లింగంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరని అర్థం" అని సుప్రీం (రాబజూతీవఎవ జశీబతీ) ధర్మాసనం అసహనం వ్యక్తంచేసింది.
తప్పిపోయిన వ్యక్తిని గుర్తించడానికి కావాల్సిన బృందాన్ని వెంటనే రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి మిస్ అయిన తర్వాత తొలి గంటలు కీలకమని, ఆ సమయంలోనే పోలీసులు తక్షణం స్పందిస్తే.. వారిని గుర్తించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని పేర్కొంది. అలాగే ఆ వ్యక్తిని కాపాడిన వెంటనే ఎలాంటి జాప్యం లేకుండా కుటుంబ సభ్యులకు అప్పగించాలని సూచించింది.

## అమరావతి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులకు లైన్ క్లియర్..

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వం తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే భూసేకరణ చేపడుతున్నామని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పును ఇటీవల రిజర్వు చేసింది. తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ప్రక్రియను అడ్డుకోలేమని హైకోర్టు పేర్కొంది.

## ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి
ఆ సంస్థతో సీఎం రేవంత్ సోదరులకు సంబంధం లేదు. సోషల్ మీడియా పోస్టుల ఆధారంగా ఆయన ఆరోపణలు చేయడం.. ఐదు ఎకరాల్లో రూ.34 కోట్లతో ఏర్పాటయ్యే కంపెనీని రూ.200 కోట్ల సంస్థగా కేటీఆర్ చెప్పడం ఆశ్చర్యంగా ఉంది.
బీఆర్ఎస్ హయాంలో ముడుపులు తీసుకునే కంపెనీలకు భూములు ఇచ్చారా? తక్కువ ధరకు ఎందుకు ఇచ్చారో కేటీఆర్ సమాధానం చెప్పాలి. మీడియాలో వస్తుందని నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదు. పీఎం ఏక్తామాల్ టెండర్లు పారదర్శకంగా జరిగాయి. పరిశ్రమలు రావొద్దనే హిడెన్ అజెండాతో కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నా శాఖలో జరిగే ప్రతి నిర్ణయం నాకు తెలుసు. ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు. బీఆర్ఎస్ హయాంలో లీజుకు ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేశారు. అప్పుడు కేటీఆర్‌కు తప్పనిపించలేదా?బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం కలలో మాట" అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

## ఏపీలో గిరిజనుల కోసం 'శక్తి' కార్యక్రమం.. 4 ప్రత్యేక కమిటీల ఏర్పాటు

అమరావతి: గిరిజన ప్రాంతాల్లో గ్రామసభల బలోపేతానికి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏజెన్సీలో గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా 'శక్తి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ప్రతి గ్రామసభ పరిధిలో 4 ప్రత్యేక (హక్కులపై అవగాహన, వనరుల ప్రణాళిక, సంస్కృతి-క్రీడలు, విద్యా-సంక్షేమం) కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీల్లో 50 శాతం స్థానాలు మహిళలకు కల్పించాలని నిర్ణయించింది. ప్రతి కమిటీకి ఛైర్‌పర్సన్, సెక్రటరీగా గిరిజనులకే పూర్తి అవకాశం కల్పించనుంది. ఈ కమిటీల ద్వారా అటవీ వనరులు, గిరిజన సంస్కృతి పరిరక్షణ, పెసా చట్టం అమలు, సంక్షేమ పథకాలపై పల్లెల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యమని పేర్కొంది. క్షేత్రస్థాయిలో ఈ కమిటీలను పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

మొదటిపేజీ తరువాయి
తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రార్లత్రో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు.
22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లక్రు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సమీక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు.
సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు


మొదటిపేజీ తరువాయి
2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రాష్ట్రం 10.7 శాతం వృద్ధిరేటు నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో 13.5 శాతం, పారిశ్రామిక రంగంలో 10.6 శాతం, సేవల రంగంలో 9.9 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు. సాధారణ ఎగుమతుల్లో రూ.16,322 కోట్లతో 10.5 శాతం మేర వృద్ధి నమోదైనట్లు వెల్లడించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కారణంగా జీఎస్టీ పన్ను వసూళ్లు.. 21 శాతం వృద్ధితో రూ.13,282 కోట్లకు చేరిందన్నారు. రూ.2.88 లక్షల కోట్ల భారీ, మెగా ప్రాజెక్టుల గ్రౌండింగ్, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులతో 73.6 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ఈ సీజన్‌కు రాష్ట్రవ్యాప్తంగా 51.8 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. 2023-24లో రియల్ జీఎస్డీపీ 6.5 శాతంగా ఉంటే 2025-26 ఏడాదికి 9.9 శాతానికి పెరిగినట్లు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ నిర్దేశిరచిన లక్ష్యాలను చేరుకునేలా అందుబాటులో ఉన్న వనరుల నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. అలాగే, సామాన్య ప్రజలపై అదనపు ధరల భారం పడకుండా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ వృద్ధి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఎల్‌నినో సంక్షోభం నేపథ్యంలో నీటి లభ్యత, ఉత్పత్తుల విలువ జోడింపుపై సూచనాత్మక కంటిజెన్సీ ప్రణాళిక చేయాలన్నారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా ప్రణాళికల విడుదల ద్వారా లక్ష్య సాధన సులువవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

## ఆగస్టు 12న సంపూర్ణ సూర్యగ్రహణం..

మొదటిపేజీ తరువాయి
2026లో తొలి సంపూర్ణ సూర్యగ్రహణం ఇదే..
ఈ ఏడాదిలో సంభవించే తొలి సంపూర్ణ సూర్యగ్రహణం ఇదే కావడం విశేషం.ఈ గ్రహణం ప్రపంచంలోని 55 దేశాల్లో ఏదో ఒక రూపంలో కనిపిస్తుంది. వాటిలో స్పెయిన్, ఐస్‌లాండ్ దేశాల్లో మాత్రమే సంపూర్ణ సూర్యగ్రహణం ప్రత్యక్షమవుతుంది. మిగిలిన 53 దేశాల్లో పాక్షిక సూర్యగ్రహణం మాత్రమే దర్శనమిస్తుంది.
గ్రహణ సమయం (భారత కాలమానం ప్రకారం)..
పాక్షిక గ్రహణ ప్రారంభం: సాయంత్రం సుమారు 7 గంటలకు
సంపూర్ణ గ్రహణ ప్రారంభం: రాత్రి దాదాపు 9.15 గంటలకు
గరిష్ఠ గ్రహణం: రాత్రి సుమారు 11.17 గంటలకు
సంపూర్ణ దశ ముగింపు: రాత్రి సుమారు 1.20 గంటలకు (ఆగస్టు 13)
గ్రహణం ముగింపు: తెల్లవారుజామున సుమారు 3.30 గంటలకు
ఈ గ్రహణం ప్రత్యేకత ఏమిటి?
ఈ సంపూర్ణ సూర్య గ్రహణంలో చంద్రుడు సూర్యబింబాన్ని పూర్తిగా కప్పివేయడంతో, కొన్ని ప్రాంతాల్లో సుమారు రెండు నిమిషాలకు పైగా సంపూర్ణ చీకటి ఏర్పడుతుంది. అదే సమయంలో సాధారణంగా కనిపించని సూర్యుని బాహ్య వాతావరణమైన 'కరోనా (జశీతీశీఖ)' స్పష్టంగా దర్శనమిస్తుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఖగోళ శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహిస్తారు. ఐరోపాలోని కొన్ని ప్రాంతాల్లో పాక్షిక గ్రహణం కొనసాగుతుండగానే సూర్యాస్తమయం జరుగుతుంది. దీనిని 'గ్రస్తాస్తమయ గ్రహణం' అని పిలుస్తారు.
భారతదేశంలో ప్రభావం ఉందా?
ఈ గ్రహణం భారతదేశంలో ఎక్కడా కనిపించదు. అందువల్ల భారతదేశ ప్రజలకు ప్రత్యక్ష గ్రహణ దర్శనం ఉండదు. ధర్మశాస్త్రాలలో ప్రధానంగా దృశ్యగ్రహణమే ఆచారానికి ప్రమాణం. అందువల్ల భారతదేశంలో కనిపించని ఈ గ్రహణానికి సాధారణంగా సూతకం, దేవాలయాల మూసివేత, ఆహార నియమాలు, ప్రత్యేక శాంతులు వంటి ఆచారాలు అవసరం లేదని అనేక పంచాంగ సంప్రదాయాలు పేర్కొంటున్నాయి. ఈ సంపూర్ణ సూర్యగ్రహణం కర్కాటక రాశిలోని ఆశ్లేషా నక్షత్రంలో కేతుగ్రస్త సూర్యగ్రహణంగా సంభవిస్తోంది.
జ్యోతిష సంప్రదాయం ప్రకారం.. గ్రహణం ప్రత్యక్షంగా దర్శనమిచ్చే ప్రాంతాల్లో నివసించే ఆశ్లేషా నక్షత్రజాతకులు, కర్కాటక రాశివారు గ్రహణ శాంతి, జపం, దానం వంటి శాస్త్రోక్త పరిహారాలు ఆచరించడం శ్రేయస్కరంగా భావిస్తారు. భారతదేశంలో ఈ గ్రహణం కనిపించనందున మన దేశంలో నివసించే వారికి గ్రహణ శాంతులు అవసరం లేదు. గ్రహణం ప్రత్యక్షంగా కనిపించే దేశాల్లో నివసించే వారికి మాత్రమే ఆయా సంప్రదాయాల ప్రకారం ఈ నియమాలు వర్తిస్తాయి.
ఏ రాశుల వారిపై ఎలాంటి ప్రభావం?
అరిష్ట ఫలితాలు ఎక్కువగా ఉన్న రాశులు: కర్కాటక, సింహ, మేష, ధనుస్సు
అనుకూల ఫలితాలు ఉన్న రాశులు: వృషభ, కన్య, తుల, కుంభ
మిగిలిన రాశులు (మిథున, వృశ్చిక, మకర, మీన): శుభాశుభ మిశ్రమ ఫలితాలు గోచరిస్తాయి
గమనిక: ఇవి సాధారణ గోచార ఫలితాలు మాత్రమే. వ్యక్తిగత ఫలితాలు జన్మకుండలి, దశా-భుక్తులు, గోచారాలు, గ్రహణ నక్షత్ర సంబంధం వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి.
గ్రహణ సమయంలో ఏం చేయాలి?
భారతదేశంలో గ్రహణం కనిపించకపోయినా ఆధ్యాత్మికంగా ఈ సమయంలో గాయత్రీ మంత్ర జపం, ఆదిత్య హృదయ పారాయణం, నవగ్రహ స్తోత్రం, విష్ణు సహస్రనామం, మహామృత్యుంజయ మంత్ర జపం చేయడం శ్రేయస్కరంగా భావిస్తారు.
గ్రహణాన్ని వీక్షించే వారు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలివీ..
గ్రహణం కనిపించే దేశాల్లో ఉన్నవారు కళ్లతో నేరుగా సూర్యుడిని చూడరాదు.
×ూూ 12312-2 ప్రమాణం గల జుఎశ్రీఱజూంవ +శ్రీఱంంవం మాత్రమే ఉపయోగించాలి.
టెలిస్కోప్, బైనాక్యులర్ లేదా కెమెరాతో ప్రత్యేక సౌర ఫిల్టర్ లేకుండా చూడడం వల్ల శాశ్వత కంటి నష్టం కలిగే ప్రమాదం ఉంది.
ఈసారి భారతదేశంలో గ్రహణం కనిపించనందున ప్రజలు ఎలాంటి అపోహలు, భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ఆషాఢ బహుళ అమావాస్యను తెలుగు ప్రాంతాల్లో చుక్కల అమావాస్యగా పిలుస్తారు. ఈ రోజున పితృదేవతలకు తర్పణం, అన్నదానం, వస్త్రదానం, గోసేవ, బ్రాహ్మణ సంతర్పణ వంటి పుణ్యకార్యాలు చేయడం విశేష ఫలప్రదమని శాస్త్రాలు పేర్కొంటాయి. కొన్ని ప్రాంతాల్లో మహిళలు కుటుంబ క్షేమం, సంతానాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

## మీతో ఉన్నది ఎవరు..?:

మొదటిపేజీ తరువాయి
"రాహుల్‌జీ ఈ ఫొటో ఎప్పుడు, ఎక్కడ తీసుకున్నారు. మీతో ఉన్న వారెవరు..? వారెవరో తెలుసుకోవాలని ఆసక్తిగా ఉంది" అని మంత్రి పెట్టిన పోస్టు తీవ్ర విమర్శలకు దారితీసింది. మరోవైపు ఈ ఫొటో నెట్టింట్లో వైరల్ అవుతోంది.



దీంతో కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) పార్టీ స్పందించింది. మంత్రి వ్యాఖ్యలను ఖండించింది. "వారు రాహుల్ గాంధీ మిత్రుడి కుటుంబ సభ్యులు. టెక్సాస్‌లో దిగిన చిత్రమది. ఈ తరహా ఆలోచన ఏమాత్రం తగదు. మీలో దాగిఉన్న నిరాశే ఇలాంటి స్పందనకు కారణమవుతోంది. అలా జరగకుండా చూసుకోండి. ఈ ఫొటో నిజమో కాదో మీరే తెలుసుకోవచ్చు" అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మండిపడ్డారు.
మామూలుగా రాహుల్ గాంధీ పార్టీ కార్యకలాపాల నుంచి అప్పుడప్పుడు విరామం తీసుకొని విదేశీ పర్యటనలకు వెళ్తుంటారు. వీటిపై భాజపా (దీజీపీ) విమర్శలు చేస్తూనే ఉంటుంది. "జూన్ 22 నుంచి జులై 13 మధ్యలో రాహుల్ విదేశీ పర్యటన రహస్యంగానే మిగిలిపోయింది. ఆయన ఎక్కడకు వెళ్లారు..? ఎవరిని కలిశారు..? ప్రయాణ ఖర్చుల్ని ఎవరు భరించారు..?" అని కొన్నిరోజుల క్రితం భాజపా ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# బిఆర్ఎస్ హాయాం లో 90 లక్షల కు ఎకరం ఇస్తే...మేము కోటిన్నర కు ఎకరం ఇచ్చాం.

- మంత్రి శ్రీధర్ బాబు
- కేటీఆర్ ఆరోపణల్లో వాస్తవం లేదు.

**హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ**

సీఎం సోదరులకు భూ కేటాయింపులు చేసారని కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు బిఆర్ఎస్ హాయాం లో 90 లక్షల కు ఎకరం ఇస్తే...మేము కోటిన్నర కు ఎకరం ఇచ్చాం. అని బోర్డు డిసైడ్ చేసినదాని కంటే మేము రూపాయి కూడా తక్కువకు ఇవ్వలేదన్నారు 32 మంది దరఖాస్తు చేసుకుంటె అందులో ఒకటి టెస్సరాట్ కంపెనీ.. అని ఏ కంపెనీ ప్రారంబంలొ అయినా క్యాపిటల్ అమౌంట్ తక్కువ ఉంటుంది.టెస్సరాట్ కంపెనీ కి సీఎం సోదరులకు సంబంధం లేదనీ సృష్టం చేశారు సోషల్ మీడియా పోస్ట్ ల ఆధారంగా కేటీఆర్ ఆరోపణలు చేయడం ఆశ్చర్యం గా ఉందన్నారు .5 ఎకరాల లొ 34 కోట్ల తొ ఏర్పాటు అయ్యే కంపెనీ నీ రెండు వందల కోట్ల కంపెనీ అని కేటీఆర్ చెప్పడం ఆశ్చర్యం గా ఉంది.బిఆర్ఎస్ హాయాం లో ముడుపులు తీసుకునే కంపెనీ లకు భూములు ఇచ్చారా... మీరు ఎందుకు తక్కువ ధర కు భూములు ఇచ్చారో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు నియమ నిబంధనల ప్రకారమే కేటాయింపులు జరిగాయనీ.ఎవ్వరికైనా పిర్యాదు



చేసుకోవచ్చు వాళ్ళకి పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు పత్రికల్లో రాస్తారని నోటికొచ్చినట్లు మాట్లాడడం సరి కాదు ఏక్తా మాల్ టెండర్లు పారదర్శకంగా జరిగాయనీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ రూల్స్ ప్రకారం మాల్ నిర్మాణం జరుగుతుంది.200 కోట్ల సాఫ్ట్ లోన్ తిరిగి చెల్లించాల్సిందే. అని తెలిపారు పీపీపీ మోడల్ లొ టెండర్ జరిగిందనీ ప్రీ బిడ్డింగ్ లొ 7 మంది బిల్డర్ లు పాల్గొంటె , ఇద్దరిని ఎంపిక చేసారు.పీఏం ఏక్తా మాల్ నిర్మాణం లొ ప్రభుత్వ పై భారం లేకుండా లాభం జరుగుతుంది.పరిశ్రమ లు రావొద్దనే హిడెన్ ఏజెండాతో కేటీఆర్ ఇదంతా చేస్తున్నారనీ ధ్వజమెత్తారు కటీఆర్ వాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం..నా శాఖ లొ ఎవరో చెప్తే నేను పనిచేసే రకం కాదు , నా శాఖ లొ జరిగిన ప్రతీ నిర్ణయం నాకు తెలుసు. అని చెప్పారు బిఆర్ఎస్ హాయాం లొ లీజు కు ఇచ్చిన భూములను రెగ్యులరైజ్ చేసారు... అప్పుడు కేటీఆర్ కు తప్పు అనిపించలేదా.మేము హిల్ట్ పాలసీ ద్వారా నిరూపయోగంగా ఉన్న రెగ్యులరైజ్ అయిన భూములను బదలాయింపు కు ప్రయత్నం చేస్తున్నాం. అని తెలిపారు

## దోపిడీ చేసింది... మీరా మేమా..

తిరిగి బి ఆర్ ఎస్ అధికారంలోకి రావడం కలలో మాట అని పేర్కొన్నారు కక్షధోరణి కానీ వ్యక్తిగతంగా కానీ లేదనీ చట్ట ప్రకారం ముందుకు వెళ్ళుతున్నాం అని కక్షతో ముందుకెళ్లి తే వీరంతా ఎక్కడో ఉండేవాళ్ళు ప్రతి పక్షాలు రెండున్నర సంవత్సరాలుగా దుష్ప్రచారం చేస్తున్న భయపెట్టినా పరిశ్రమలు వస్తున్నాయన్నారు గత ప్రభుత్వం హయాంలో భూముల కేటాయింపు పై విచారణ చేయిస్తాంమాకు లేని ఆలోచనలు కల్పించారన్నారు

# వసంతపురి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 12.5 ఎంవీఏ నుంచి 16 ఎంవీఏకు పెంచిన టీజీఎస్పీడీసీఎల్

- వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం మౌలిక సదుపాయాల బలోపేతం -- సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

**హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ**

టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మార్గదర్శకత్వంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని సైనిక్‌పురి డివిజన్, మల్కాజ్‌గిరి సబ్-డివిజన్, వసంతపురి సెక్షన్‌లో ఉన్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 12.5 ఎంవీఏ నుంచి 16 ఎంవీఏకు పెంచడం జరిగింది. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నరసింహులు రిబ్బన్ కట్ చేసి, స్విచ్ ఆన్ చేసి అప్‌గ్రేడ్ చేసిన 16 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రత్యేక ప్రాధాన్యత



ఇస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల అప్‌గ్రేడేషన్, కొత్త విద్యుత్ మౌలిక వసతుల ఏర్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. వసంతపురి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 12.5 ఎంవీఏ నుంచి 16 ఎంవీఏకు పెంచడం వల్ల వసంతపురి, మల్కాజ్‌గిరి, సైనిక్‌పురి మరియు పరిసర ప్రాంతాల వినియోగదారులకు మెరుగైన వోల్టేజ్‌తో కూడిన నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు భవిష్యత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ సామర్థ్య పెంపు వల్ల సంబంధిత ప్రాంతాల్లో లోడ్ పంపిణీ మెరుగుపడటంతో పాటు వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విద్యుత్ అంతరాయాలు తగ్గే అవకాశం ఉందన్నారు. అలాగే రాబోయే కాలంలో విద్యుత్ డిమాండ్ పెరిగినా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ అప్‌గ్రేడేషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రజలకు సురక్షితమైన, విశ్వసనీయమైన నిరంతరాయ విద్యుత్ సేవలు అందించడమే టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను నిరంతరం ఆధునీకరిస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడం టీజీఎస్పీడీసీఎల్ యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్స్), మేడ్చల్ జోన్ రమేష్, సూపరింటెండింగ్ ఇంజనీర్, హబ్సిగూడ సర్కిల్ వెంకన్న, సంబంధిత డివిజనల్ మరియు సబ్-డివిజనల్ అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 21 సర్కిళ్లలో కొనసాగుతున్న టీజీఎస్పీడీసీఎల్ "ప్రజా బాట -- వాక్ అలోంగ్ ది లైన్" కార్యక్రమం

- వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలందించడమే లక్ష్యం --
- సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

**హైదరాబాద్, ఆగస్టు 11, జన తెలంగాణ**

టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని 21 సర్కిళ్లలో "ప్రజా బాట -- వాక్ అలోంగ్ ది లైన్" కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ప్రజల వద్దకే వెళ్లి విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలోనే పరిష్కార చర్యలు చేపట్టడం, విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ డా. ఎన్.నర్సింహులు , చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు, ఆర్టిజన్లు మరియు ఇతర ఉద్యోగులు సీఎండీ స్థాయి నుంచి ఫీల్డ్ స్థాయి వరకు భాగస్వాములై విద్యుత్ మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు.నేడు నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో అధికారులు గ్రామాలు, కాలనీలు, బస్తీలను సందర్శించి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, చెట్ల కొమ్మల వల్ల ఏర్పడే అంతరాయాలు, లూజ్ కనెక్షన్లు, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు వంటి సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టారు.కొన్ని ప్రాంతాల్లో డీఈ రమేష్ చంద్ర, ఏడీఈ సైదులు, ఏఈ సంతోష్ మరియు వారి బృందం



చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల పరిశీలన, డీటీఆర్ నిర్వహణ, కనెక్షన్ల తనిఖీ తదితర పనులను స్వయంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ నుమాన్ మహమ్మద్, తనాషా నగర్ కాలనీ అధ్యక్షుడు సీతారామదాస్, టీపీసీసీ నాయకుడు వాసిరెడ్డి నరేష్, ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు వంశీతో పాటు పలువురు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారానికి తమ సహకారాన్ని అందించారు.

## సబ్‌స్టేషన్ల ఆధునీకరణ -- శ్రమదానంతో సేవాభావం

ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ సర్కిల్ పరిధిలోని 33/11 కేవీ యాదిర సబ్‌స్టేషన్ వద్ద ఉద్యోగులు స్వచ్ఛంద శ్రమదానంతో యార్డ్ శుభ్రపరిచే పనులు, కలుపు మొక్కల తొలగింపు, నిర్వహణ మరమ్మతులు, సబ్‌స్టేషన్ సుందరీకరణ పనులు చేపట్టారు. సబ్‌స్టేషన్ పనితీరు, భద్రతా ప్రమాణాలు, పరిశుభ్రత మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ సెక్షన్‌లో సాకేత్ ఇండియా ఫీడర్, జీడిమెట్ల డివిజన్‌లోని షాపూర్‌నగర్ శివాలయం ప్రాంతం, గద్వాల సర్కిల్ పరిధిలోని ఈజా టీచర్స్ కాలనీ, నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినపల్లి, మెదక్ సర్కిల్‌లోని తూప్రాన్ మార్కెట్ డీటీఆర్, సిద్దిపేట గ్రామీణ డివిజన్‌లోని జక్కాపూర్ సబ్‌స్టేషన్, బోయిన్‌పల్లి, జేఆర్ గూడెం, హైదర్‌గూడ, అస్మాన్‌గఢ్, కీసర తదితర ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో నిర్వహణ పనులు చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే చెట్ల కొమ్మల తొలగింపు, డీటీఆర్ యార్డుల శుభ్రత, క్రీపర్స్ తొలగింపు, లూజ్ లైన్ల బిగింపు, వంగిపోయిన స్తంభాల సరిదిద్దడం, బలహీనమైన స్తంభాల పునర్నిర్మాణం, ఇన్సులేటర్ల మార్పిడి, డ్యామేజ్ అయిన బుష్ క్లాంపులు మరియు లగ్స్ మార్పిడి, ఫీడర్ల తనిఖీలు, భద్రతా ప్రమాణాల అమలు వంటి పనులు చేపట్టారు.అదేవిధంగా డీటీఆర్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్త, మురుగు, పొదలు మరియు కలుపు మొక్కలను తొలగించి విద్యుత్ పరికరాల భద్రత, విశ్వసనీయత పెంపునకు చర్యలు తీసుకున్నారు.ప్రజా బాట కార్యక్రమం ద్వారా వినియోగదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంలో టీజీఎస్పీడీసీఎల్ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు.ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, క్షేత్రస్థాయిలోనే పరిష్కారాలు అందించడం ద్వారా విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచడమే ప్రజా బాట కార్యక్రమం లక్ష్యం" అని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ తెలిపారు.

# రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య దారుణ హత్య కేసు:

- నేపాల్ ముఠా సభ్యుడిపై పీడీ యాక్ట్ ప్రయోగం

**హైదరాబాద్ (ఆగస్టు 11): జన తెలంగాణ**

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి రాయ్ వినయ్ రంజన్ భార్య శ్రీమతి తనుజా రంజన్ (62) దారుణ హత్య, దోపిడీ (మర్డర్ ఫర్ గెయిన్) కేసులో ప్రధాన నిందితుడైన నేపాల్ ముఠా సభ్యుడిపై హైదరాబాద్ నగర పోలీసులు పీడీ యాక్ట్ (ౠణ ాాష్) ప్రయోగించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ (ాఘూ) మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. నేపాల్‌లోని అచ్చామ్ జిల్లా, తిమిల్‌సైన్ గ్రామానికి చెందిన సునీల్ బహదూర్ ఔజీ అలియాస్ సునీల్ పరియార్ (29, వృత్తి: కార్ డ్రైవర్, ప్రస్తుతం నవీ ముంబైలోని పన్వేల్ వాసి) నేరపూరిత చరిత్రను పరిగణనలోకి తీసుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు (ఆర్డర్ నెం: ాదీ(చీశీ).688/జ×ఖ-1/ౠణ/న్ణ/2026, తేది: 10.08.2026). తెలంగాణ ప్రివెన్షన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ యాక్ట్-1986 సెక్షన్ 3(2) కింద నిందితుడిపై మంగళవారం (11.08.2026) పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించారు.కేసు పూర్వాపరాలు ఒ నేర చరిత్ర: జూబ్లీహిల్స్ క్రైమ్ నం. 307/2026 (దీచీూ సెక్షన్లు 103(1), 309(2), 317(3)) కింద నమోదైన కేసులో నిందితుడు తన ముఠా సభ్యులతో కలిసి పథకం ప్రకారం తనుజా రంజన్ నివాసంలోకి అక్రమంగా చొరబడ్డాడు. వృద్ధురాలిని బంధించి, ఊపిరాడకుండా చేసి అత్యంత కిరాతకంగా హతమార్చారు. అనంతరం ఇంట్లోని బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఈ కేసులో పోలీసులు తీవ్రంగా శ్రమించి నిందితుడిని 2026 మే 22న అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

ఇతనికి అంతర్రాష్ట్ర నేర చరిత్ర కూడా ఉంది:

1.గుజరాత్‌లోని జామ్‌నగర్ జిల్లా 'ఎ' డివిజన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 11202008242284/2024 కింద కేసు నమోదై ఉంది.

2.మహారాష్ట్రలోని నైగావ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 611/2024 కింద మరో దోపిడీ కేసు నమోదై ఉంది.

# 24 మద్యం బాటిళ్ల పట్టివేత...

**హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ**



శంషాబాద్ ఎయిర్పోర్టు్క గోవా ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా నా డ్యూటీ పై లిక్కర్ను తీసుకు వస్తున్నారని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బీ టీం ఎఱ ఎంపీ ఆర్ చంద్రశేఖర్ అండ్ సిబ్బంది కలిసి శంషాబాద్ రోడ్డుపై వాహనాలు తనిఖీలు నిర్వహించారు.

గోవా ప్రాంతం నుంచి వచ్చిన మద్యం బాటిల్లను ఎస్టిఎఫ్ బీ టీం పట్టుకొని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ తెలిపారు.అడిషనల్ కమిషనర్, జాయింట్ కమిషనర్లు, పాల్గొన్నారు

# ఆబ్కారీ భవన్ లో బోనాల ఉత్సవాలు...

**హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ**

ఆబ్కారీ భవన్ లో మంగళవారం బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్కారీ భవన్ లో లలిత అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి హరి కిరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషనర్ తో పాటు భవన్ లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పూజలు నిర్వహించారు.అనంతరం బోనాల సందర్భంగా భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. భోజనాలను లలిత అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో



డిప్యూటీ కమిషనర్లు అసిస్టెంట్ కమిషనర్లు ఇ ఎస్ లు,ఏఈ ఎస్ లు సిఐ లతో పాటు టీజీబీసీఎల్ ఉద్యోగులు, ఉద్యోగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా రథసారధి సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్..

**కరీంనగర్ ఆగస్టు 11 జన తెలంగాణ**



బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశంను మంగళవారం రోజునా హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్, విశ్వహిందూ పరిషత్ , కరీంనగర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా , పార్టీకి అంకితభావంతో సేవలందించి భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా న్యాయవాది సాయిని మల్లేశం నియమితులు కావడం సంతోషకరంగా ఉందని , వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ సభ్యులు చెప్పారు.

బిజెపి జిల్లా రథసారథి సాయిని మల్లేశం ఇన్స్పిరేషన్ నాయకుడని బిజెపి హుస్నాబాద్ నేత పొన్నం శ్రీనివాస్ కొనియాడారు. బిజెపి నాయకులు పొన్నం శ్రీనివాస్ మంగళవారం రోజున జిల్లా రథసారథి సాయిని మల్లేశంను ఘనంగా సన్మానించారు.కరీంనగర్ జిల్లా బీజేపీకి కొత్త దిశ , కొత్త నాయకత్వం సాయిని మల్లేశం ఆధ్వర్యంలో దక్కడం హర్షనీయమని , సాయిని మల్లేశం నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ,పనిచేసే ప్రతి సామాన్య కార్యకర్తకు సాయిని మల్లేశం ఇన్స్పిరేషన్ నాయకుడు అని పొన్నం శ్రీనివాస్ అన్నారు.

# ఖర్ఖానా గడ్డ-2 అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సేవా కార్యక్రమం...

**కరీంనగర్ ఆగస్టు 11 జన తెలంగాణ**



కరీంనగర్ పట్టణం కార్ఖానా గడ్డ -2 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం రోజున శ్రీ కృష్ణ చైతన్య అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు పద్మిని ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ స్కూల్ పిల్లలకు కాపీలు, పలకలు, బలపాలు, ఆట వస్తువులు మరియు బిస్కట్ ప్యాకెట్లు డొనేట్ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమారాణి, అంగన్వాడీ టీచర్ . కే వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్ పి. రమ, ఆసరా వర్కర్, ఆర్ పి మూర్తి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉమారాణి మాట్లాడుతూ శ్రీ కృష్ణ చైతన్య అమ్మ ఫౌండేషన్ పద్మిని ఆధ్వర్యంలో పద్మిని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా మరిన్ని చేయాలని ఆకాంక్షించి , ఈ సందర్భంగా వారిని అభినందించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 12, 2026

## సాంఘిక వ్యతిరేక శక్తులపై ఫలక్‌నుమా పోలీసుల ఉక్కుపాదం -- 7 గురికి జైలు శిక్ష ఖరారు:

●ఏసీపీ ఎం.ఎ. జావెద్ వెల్లడి

హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ

హైదరాబాద్ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, బహిరంగ ప్రదేశాలలో న్యూసెన్స్ సృష్టిస్తూ, అనుమానాస్పదంగా తిరుగుతూ సమాజ ప్రశాంతతను దెబ్బతీసే సాంఘిక వ్యతిరేక శక్తులపై ఫలక్‌నుమా పోలీసులు నిఘాను, కఠిన చర్యలను మరింత ముమ్మరం చేసినట్లు ఫలక్‌నుమా డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఇంచార్జ్) ఎం.ఎ. జావెద్ గారు తెలిపారు.ఈ నివారణ చర్యల్లో భాగంగా వివిధ కేసులలో పట్టుబడిన ఏడుగురు నిందితులను గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, గౌరవ 9వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (హైదరాబాద్) వారి నేరాలను నిర్ధారిస్తూ వేర్వేరు కేసుల్లో 3 రోజుల నుండి 8 రోజుల వరకు జైలు శిక్ష విధించారని ఏసీపీ పేర్కొన్నారు.శిక్ష పడిన వారిలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన రౌడీషీటర్ హుస్సేన్ ఖాన్ (20) కత్తిని చేతబూని వీధుల్లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఫలక్‌నుమా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతనిపై హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 61-ఎ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఇతనికి 8 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. అలాగే అనుమానాస్పద కదలికలు, బహిరంగ ప్రదేశాలలో న్యూసెన్స్ సృష్టించడం, ప్రజలపై దాడులకు పాల్పడడం వంటి నేరాలకు సంబంధించి మిగిలిన ఆరుగురు నిందితులకు ఆయా కేసులలో 3 రోజుల చొప్పున జైలు శిక్ష పడిందని వివరించారు.ఫలక్‌నుమా పోలీసుల హెచ్చరిక: ప్రజా శాంతికి భంగం కలిగించినా, బహిరంగ ప్రదేశాలలో అల్లర్లు సృష్టించినా, ప్రజలను బెదిరించినా, దాడులకు దిగినా లేదా ఆయుధాలు ధరించి తిరిగినా రౌడీషీటర్లు, పాత నేరస్థులు మరియు సాంఘిక వ్యతిరేక శక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారి పట్ల ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ముందస్తు నిఘా, తనిఖీలు మరియు న్యాయపరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.అదే సమయంలో, తమ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు లేదా ఆయుధాలు కలిగి ఉన్న సమాచారం తెలిస్తే వెంటనే ఫలక్‌నుమా పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## గాంధీ భవన్లో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ గారితో ప్రత్యేకంగా సమావేశమైన టీపీసీసీ ఉపాధ్యక్షులు,కూకట్పల్లి పార్టీ ఇంచార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ



మంగళవారం రోజు అధిష్టానం పిలుపు మేరకు బండి రమేష్ గాంధీభవన్ లో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, వా×= తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి గంప వేణుగోపాల్ గార్లతో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా జరిగిన వా×= కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కీలకంగా వ్యవహరించిందని,ముఖ్యంగా కూకట్పల్లి నియోజకవర్గంలో బూత్ వారీగా దీూా లను నియమించి సక్సెస్ చేశామని, సావంత్ గారికి వివరించారు.ప్రజలకు దగ్గర కావడానికి, దొంగ ఓట్లను గుర్తించడానికి దీూా వ్యవస్థ బాగా ఉపయోగపడిందని బండి రమేష్ చెబుతూ కూకట్పల్లి వా×= ప్రక్రియ విషయాలను సచిన్ గారితో పంచుకున్నారు . టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా, జహీరాబాద్ పార్లమెంట్ ఇంఛార్జిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ , ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్లు, రానున్న కార్పొరేషన్ ఎన్నికలకోసం సిద్ధంగా ఉన్నట్లు సచిన్ సావంత్ గారికి నివేదికలు అందించారు.

# ఓల్డ్ సిటీ మెట్రో పనుల్లో వేగం పెంచండి

●వీలైనంత త్వరగా టెండర్ ప్రక్రియ ప్రారంభించాలి

●మెట్రో రద్దీకి అనుగుణంగా కొత్త కోచ్ లు కొనుగోలు చేయాలి

●ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ



హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశలో భాగంగా పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎవీఇూ)పై సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాతబస్తీ మెట్రో పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ పొడవునా రోడ్డు విస్తరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ కారిడార్ లో మెట్రో పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను మొదలు పెట్టాలని తెలిపారు. మెట్రో విస్తరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రోకు రోజురోజుకు రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రద్దీకి అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణీకుల రద్దీకి తగినట్టుగా మెట్రో రైల్ కు అదనపు బోగీలను జత చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి మెట్రో రైల్ కోచెస్ ను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మెట్రో ఫేజ్-2 లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కి.మీ కారిడార్ కోసం ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రోను సంప్రదించి అవసరమైన సలహాలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

### డిసెంబర్ లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

డిసెంబర్ లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార రంగంలో వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్ లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది నిర్వహించిన సమ్మిట్ లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పురోగతికి సంబంధించి పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ప్రభుత్వ సలహాదారులు రామకృష్ణారావు, ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, అదనపు ఎండీ అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి బోనాల జాతరలో పాల్గొన్న బండి రమేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 11: జన తెలంగాణ

శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ తల్లి -- నీలమణి దుర్గమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించిన అమ్మవారి



బోనాల జాతర కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ లిబండి రమేష్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేక ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సంతోషం, ఆరోగ్యం కలగాలని బండి రమేష్ ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో ప్రశాంతి నగర్ డివిజన్ ప్రెసిడెంట్ చంద్రరావు, నాగార్జున, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, వాసు, రమణ, పాల్గొన రావు, కామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టి, కమిషన్ల పాలన సాగిస్తున్న రేవంత్ ప్రభుత్వం: బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ



తెలంగాణ రాష్ట్రంలో పాలన పూర్తిగా దిగజారిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లను రోడ్డుపైకి తెచ్చే పరిస్థితిని సృష్టించిందని బీజేఎల్పీ నాయకుడు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.30--40 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసిన రిటైర్డ్ ఉద్యోగులు తమ సొంత రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందేందుకు కూడా శాతం ఇవ్వాల్సిన దుస్థితి వచ్చిందని మహేశ్వర్ రెడ్డి వాపోయారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి భార్యను కలిసిన ఒక రిటైర్డ్ ఉద్యోగికి 10 శాతం కమిషన్ ఇస్తేనే బిల్లు క్లియర్ అవుతుందని చెప్పినట్లు వార్తలు రావడం శోచనీయమన్నారు. అంతేకాకుండా, బిల్లులు క్లియర్ కావాలంటే 30 శాతం కమిషన్ ఇవ్వాలని అడుగుతున్నారని, సెక్రటేరియట్‌లోనే డిప్యూటీ సీఎం చాంబర్ ముందు చిన్న కాంట్రాక్టర్లు ధర్నా చేసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కుల కోసం బీజేపీ ప్రతిపక్షంగా ఇందిరా చౌక్‌లో పోరాటం చేసిందని గుర్తుచేశారు.గత రెండున్నర సంవత్సరాలుగా సర్పంచులు, చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టు ఆదేశాలు మరియు 500--600 కంటెంప్ట్ కేసులు ఉన్నప్పటికీ బాధితులకు న్యాయం జరగడం లేదని ఆయన ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సీఎస్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ, హైడ్రా కమిషనర్ వంటి ఉన్నతాధికారులు కోర్టు చుట్టూ తిరుగుతూ వారెంట్లు ఎదుర్కొనే ఆందోళనకర పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. అధికారులు చట్టాన్ని, రూల్ ఆఫ్ లాను మర్చిపోయి కేవలం మంత్రుల ఒత్తిళ్లకు లొంగి చట్టవిరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవద్దని, ఈ ప్రభుత్వం శాశ్వతం కాదని, భవిష్యత్ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారమే పనిచేయాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు రూ.4 లక్షల కోట్ల అప్పు చేసిందని, గత నాలుగు నెలల్లోనే రూ.35 వేల కోట్లు (నిమిషానికి రూ.20 లక్షలు) అప్పు చేస్తోందని వివరించారు. జీఎస్‌డీపీలో 50 శాతానికి పైగా అప్పులున్న తెలంగాణ ఆర్థిక అత్యవసర పరిస్థితి వైపు వెళ్తోందని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ (సుమారు రూ.15 వేల కోట్లు), ఆరోగ్యశ్రీ (దాదాపు రూ.15 వేల కోట్లు), రిటైర్మెంట్ బెనిఫిట్స్ (సుమారు రూ.8 వేల కోట్లు), ఉద్యోగుల బకాయిలు, సర్పంచులు, మున్సిపాలిటీలు మరియు సింగరేణి బకాయిలు (రూ.60 వేల కోట్లు) చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ప్రాజెక్టుల పేరుతో హడావుడి చేస్తోందని విమర్శించారు.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో గుంతల రోడ్లు, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటే, ఉన్న నగరానికే దిక్కులేకుండా పోతుంటే.. "ఫ్యూచర్ సిటీ", "మూసీ రివర్ ఫ్రంట్", "కొడంగల్ లిఫ్ట్" పేరుతో వేల కోట్ల రూపాయల కాంట్రాక్టర్లు, కమిషన్ల కోసం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లే డిజైన్లు, ఎస్టిమేట్లు, టెండర్లు, బిల్లులను నిర్ణయించే విపరీత ధోరణి నడుస్తోందన్నారు. సింగరేణి విషయంలో కూడా ప్రయోజనాల కంటే కమిషన్లపైనే దృష్టి పెట్టారని, తాడిచర్ల బొగ్గు బ్లాక్ వ్యవహారంలో మంత్రి వివేక్ వెంకటస్వామి గతంలో చేసిన రూ.20 వేల కోట్ల కుంభకోణం ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 10 ఏళ్లు పాలించే ధైర్యం ఉంటే వెంటనే స్థానిక సంస్థలు, కార్పొరేషన్ల ఎన్నికలు పెట్టాలని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. అవినీతి, కమిషన్ల వ్యవహారాలపై రిటైర్డ్ ఉద్యోగులు, చిన్న కాంట్రాక్టర్లు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఏసీబీ మరియు సంబంధిత అధికారులు సుమోటోగా కేసులు నమోదు చేసి విచారణ జరపాలని కోరారు. బాధితులందరికీ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, త్వరలోనే రెవెన్యూ శాఖలో జరుగుతున్న భారీ అవకతవకలు, కుంభకోణాలను ఆధారాలతో సహా బయటపెడతామని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## హర్ ఘర్ తిరంగా యాత్రపై బీజేపీ సన్నాహక సమావేశం.

**ఆగస్టు 14న ట్యాంక్‌బండ్‌పై పెద్దఎత్తున జాతీయ జెండాలతో తిరంగా యాత్ర.**

హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ



హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ఆగస్టు 14న మధ్యాహ్నం 3 గం.లకు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించనున్న భారీ తిరంగా యాత్ర కు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ట్యాంక్‌బండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు జరగనున్న ఈ తిరంగా యాత్రను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణపై జీహెచ్ఎంసీ పరిధిలోని 8 జిల్లాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, ఇతర ముఖ్య నాయకులతో రాంచందర్ రావు గారు సమగ్రంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జాతీయ జెండాలతో తిరంగా యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## సీఎం రేవంత్ ,మంత్రి ఉత్తమ్ ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ యాగం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

హైదరాబాద్ ఆగస్టు 11 జన తెలంగాణ




నాగార్జున సాగర్ లో వరుణ యాగం చేశారనీ .సీఎం రేవంత్ ,మంత్రి ఉత్తమ్ ప్రజలను మభ్యపెట్టేందుకు ఈ యాగం చేశారనీ ఆరోపించారు

వాళ్ళు తమ పదవులు కాపాడుకోవడానికే ఈ యాగం చేశారనీ ..రైతులకు క్షమాపణ చెప్పి యాగం చేయాల్సింది

..కృష్ణా జలాలను ఏపీ కి తాకట్టు పెట్టిన ఘనత రేవంత్ సర్కార్ దే ..తుంగభద్ర ,బీమా నదులపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల పై ఈ ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు

..తన సొంత నియోజకవర్గానికి లిఫ్ట్ కోసం రేవంత్ ఉమ్మడి పాలమూరు జిల్లా కు అన్యాయం చేశారు

..నీళ్లున్నా లిఫ్ట్ చేయక తెలంగాణ రైతాంగాన్ని నట్టేట ముంచుతున్నారనీ మండిపడ్డారు

..ఏపీ బనకచర్ల ద్వారా నీళ్లు తరలించుకుపోతుంటే చోద్యం చూస్తున్నారు

..కృష్ణా జలాల్లో మన కున్న వాటాను కూడా వినియోగించుకోలేని అసమర్ధ సర్కార్ ఇది ..ఎస్ ఎల్ బీ సీ సొరంగం లో ఎనిమిది మంది చనిపోయినా శవాలు తీయని ఉత్తమ్ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారనీ ధ్వజమెత్తారు ..చంద్రబాబు ను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్ ,ఉత్తమ్ పోటీపడుతున్నారనీ

..కన్నెపల్లి దగ్గర లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్నా లిఫ్ట్ చేయడం లేదనీ స్పష్టం చేశారు ..ఎల్ నినో హెచ్చరికలు ఎప్పుడో వచ్చినా ఈ ప్రభుత్వం నిద్రపోయింది

...నిన్న వరుణ యాగం తర్వాత వర్షాలు ఆగిపోయాయి .ఎండలు మొదలయ్యాయనీ ..సీఎం వర్షాలు పడాలని కోరుకోలేదు ..తన పదవి ఉండాలని కోరుకున్నారన్నారు

...తాగునీటికి కూడా ఎద్దడి వచ్చే పరిస్థితి ఏర్పడింది

..కన్నెపల్లి ద్వారా నీళ్లను లిఫ్ట్ చేస్తే సూర్యాపేట దాకా నీళు వచ్చే పరిస్థితి ఉండేదనీ ...రాష్ట్రం లో కరువు కాంగ్రెస్ వల్లనే వచ్చింది ...దేవుడి మీద వీళ్లకు నమ్మకం లేదు

..అందుకే యాగాలు చేసినా వర్షాలు పడటం లేదనీ

..మానవ ప్రయత్నం చేయక దేవుడిని నమ్ముకుంటే దేవుడు కూడా కరుణించరు ..ఉత్తమ్ సొంత జిల్లాకు ద్రోహం చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు

...క్షుద్ర పూజలు అని మా నేత హరీష్ రావు ను కావాలనే కాంగ్రెస్ నేతలు బద్నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారనీ

..అసలైన దుష్ట శక్తులు కాంగ్రెస్ నేతలే ...తెలంగాణ ను సశ్యశ్యామలం చేయాలని కేసీఆర్ ప్రయత్నిస్తే కాంగ్రెస్ నేతలు ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నారనీ చెప్పారు

..కాంగ్రెస్ పాలకులకు కమీషన్ల మీద ఉన్న ధ్యాస రైతాంగ సంక్షేమం మీద లేదు ..దేవుడి మీద భారం వేయడం కాదు

..గోదావరి కృష్ణా నీళ్లను సద్వినియోగం చేసే ప్రయత్నాలు చిత్తశుద్ధితో చేయాలన్నారు ..ఇప్పటికైనా కళ్ళు తెరచి ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలి ..కన్నె పల్లి పంప్ ను వెంటనే ఆన్ చేయాలి

..గోదావరి కృష్ణా నదుల్లో ప్రవహిస్తున్న నీళ్లను చెరువులకు రైతుల బీళ్లకు మళ్లించాలనీ డిమాండ్ చేశారు

..(ఈ ప్రెస్ మీట్లో రవినాయక్ ,ఫయాజ్ పాల్గొన్నారు )

## తుపానుతో... 2,230 విమానాల రద్దు

బీజింగ్: చైనా తూర్పు తీరంలోని జెజియాంగ్ ప్రావిన్స్‌ను ఆదివారం మధ్యాహ్నం డాల్ఫిన్ తుపాను తాకింది. ఈ సంవత్సరం చైనాలో సంభవించిన తుపానుల్లో ఇది 13వది. దీంతో చైనా జాతీయ వాతావరణ సంస్థ అత్యున్నత స్థాయి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ తుపానువల్ల గాలులు ఒక సెకనుకు 42 మీటర్ల వేగంతో వీస్తున్నాయి. తుపాను కారణంగా షాంఘైలోని రెండు ప్రముఖ విమానాశ్రయాల్లో దాదాపు 2,230 విమానాలు రద్దయ్యాయి. 720 సోమవారం వరకూ రద్దయ్యాయి. హాంగ్‌జావ్ నగరంలోని విమానాశ్రయంలో రాకపోకలు సాగించాల్సిన దాదాపు 500 విమానాలు రద్దయ్యాయి.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం ఆగస్ట్ 12, 2026

# ‘అగధ’ కంటెంట్ చూసి ‘ఈ సారి కొడుతున్నారు సార్’ అని మహేష్, ‘కొడుతున్నావ్ బావ’ అని ప్రభాస్ అన్నారు - దర్శకుడు ఎం.ఎస్. రాజు

**మిస్టిక్ డివైన్ థ్రిల్లర్‌గా తెరెక్కించిన ‘అగధ’ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉంటుంది - దర్శకుడు ఎం.ఎస్. రాజు**

**‘అగధ’ చిత్రాన్ని చూశాక విజయం సాధిస్తుందని నా మనసుకి అనిపించింది - దర్శకుడు ఎం.ఎస్. రాజు**

జన తెలంగాణ సినిమా

శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రం ‘అగధ’. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాని ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో మంగళవారం నాడు దర్శకుడు ఎం.ఎస్. రాజు మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలు ఓ సారి చూద్దాం.



‘అగధ’ అంటే ఏంటి?

‘అగధ’ అని టైటిల్ పెట్టగానే చాలా మంది నెట్‌లో సర్చ్ చేశారు. అగధ అంటే లోతైన అంశం, ఓ శూన్యం అని చెప్పుకోవచ్చు. మనం దేవుడ్ని, దెయ్యాలను కంటితో చూడలేదు. అలాంటి ఫోర్స్‌లకు మధ్య జరిగే కథ ‘అగధ’. ప్రస్తుతం సినిమాకి ఓపెనింగ్స్ తీసుకు వచ్చేది యూత్, మాస్ ఆడియెన్స్. ఆ తర్వాత మౌత్ టాక్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్ బయటకు వస్తారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శ్యాం ప్రసాద్ రెడ్డి నా గురించి ఓ మాట చెప్పాడు. నాకు తెలిసిన ఎం.ఎస్. రాజు కేవలం హారర్ ఎలిమింట్స్‌తో మాత్రమే సినిమా తీయడు.. ఇందులో చాలా అంశాలు ఉంటాయి అని ఆయన అన్నాడు. నన్ను ఎంత అర్థం చేసుకున్నాడో ఆ మాటలే సాక్ష్యం. ఆయన చెప్పినట్టుగానే కేవలం ఇందులో హారర్, భయపెట్టే అంశాలు మాత్రమే ఉండవు. అన్ని రకాల అంశాలు ‘అగధ’లో ఉంటాయి. దేవుడికి వ్యతిరేకంగా పని చేసే ఓ దుష్ట శక్తిని ‘అగధ’ అన్నట్టుగా చూపించాను.

‘అగధ’ కోసం మీరు చేసిన రీసెర్చ్ గురించి చెప్పండి?

‘అగధ’ కోసం చాలా రీసెర్చ్ చేశాను. చాలా చోట్ల తిరిగాను. అవన్నీ కూడా ఆడియెన్స్‌కి అవసరం లేదు. ఇదొక ఆర్ట్ ఫిల్మ్‌లా కాకుండా అందరినీ రంజింపజేసేలా రూపొందించాను. నేను చూసిన రియాల్టీకి నా ఫ్యాంటసీని జోడించి ఓ మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వాలని తీశాను. ‘దేవి’ టైంలో నేను ఎన్నో ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నాను. కానీ ఏదో ఒక పవర్ నన్ను ముందుకు నడిపించింది. ఇప్పుడు ‘అగధ’ జర్నీలోనూ నాకు అలాంటి ఓ ఫోర్స్ ముందు ఉండి నడిపించినట్టుగా అనిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న తరాన్ని అట్రాక్ట్ చేసేలా దుష్టశక్తి మీద ఓ సినిమాని తీయాలని అనుకుని ‘అగధ’ చేశాను. కేవలం సింగిల్ స్క్రీన్స్ కాదు మల్టీప్లెక్స్ ఆడియెన్స్‌ని కూడా ఆకట్టుకోవాలని అనుకున్నాను. ఈ చిత్రాన్ని నిజాయితీతో తెరకెక్కించాను.

మీరు సడెన్‌గా సినిమాల్ని నిర్మించడం ఆపేశారు.. ఎందుకు?

‘ఆట’, ‘మస్కా’ మంచి చిత్రాలు. కమర్షియల్‌గా విజయాలు అందుకున్నాను. కానీ నా స్టాండర్డ్‌లో లేవు అని చాలా మంది అన్నారు. ఆ తర్వాత మా అబ్బాయి కెరీర్ మీద కూడా ఫోకస్ పెట్టాను. చాలా ఏళ్ల తర్వాత ‘డర్టీ హరి’ని తీశాను. అది నా టేస్ట్‌కి పూర్తి భిన్నంగా ఉంటుంది. నా జర్నీలో ఎప్పుడూ కూడా కొత్త కథలకే ఓకే చెబుతూ వచ్చాను. ఎం.ఎస్. రాజు ఎలాంటి జానర్‌లో అయినా కూడా సినిమా తీయగలడు అనే పేరు సంపాదించుకోవాలి. నాకు నచ్చిన ఆర్ట్ ఫిల్మ్ తీసే బదులు మంచి కమర్షియల్ సినిమాని తీయడానికే ఇష్టపడతాను.

‘అగధ’ చిత్రం విజయంపై భారీ నమ్మకంతో ఉన్నారు?

నేను ఇంత వరకు స్టేజ్ మీద అలా ఓపెన్‌గా సినిమా బాగుంది అని స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. కానీ ‘అగధ’ చూసిన తర్వాత సినిమా బాగుంది, విజయం సాధిస్తుందని నా మనసుకి అనిపించింది. అదే విషయాన్ని చెప్పా. మూవీని చూసిన తర్వాత అందరూ కూడా బాగుందని చెప్తారనే నమ్మకం నాకు ఉంది.

‘అగధ’ వీఎఫ్ఎక్స్ వర్క్ ఎలా ఉంటుంది?

నేను ప్రతీ ఫ్రేమ్ మీద ఫోకస్ పెడతాను. నాకు క్లారిటీ వస్తే తప్పా ముందుకు వెళ్లను. నేను తీసిన ప్రతీ చిత్రంలో నా ఇన్వాల్వ్మెంట్ ఉంటుంది. ప్రతీ క్రాఫ్ట్ గురించి ఆలోచిస్తాను. నేను నిర్మాతగా ఉన్నప్పుడు కూడా దర్శకులతో కథా విషయంలో చర్చించేవాడ్ని. వాళ్లు కూడా నా సలహాలను తీసుకునేవారు. ఇప్పటి వరకు మీరు చూసిన టీజర్, ట్రైలర్‌లను బట్టే మా సినిమాలోని వీఎఫ్ఎక్స్ వర్క్ స్టాండర్డ్ గురించి అర్థమై ఉంటుంది. సినిమాలో అంతకు మించి ఉంటుంది.

ఎన్టీ రామారావు గారి గురించి మీరు మాట్లాడిన వ్యాఖ్యల్ని సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారు. దానిపై మీ వివరణ ఏంటి?

నేను ఇంత వరకు ఏ సినిమాకి కూడా బ్రహ్మ ముహూర్తంలో లేచి పని చేయలేదు. కానీ ‘అగధ’ కోసం ఎన్టీ రామారావు గారిలా ఉదయం మూడు గంటలకే నిద్ర లేచేవాడ్ని. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని పని చేశాను అని చెప్పే క్రమంలో అందరికీ తెలిసిన విషయాన్ని నేను సరదాగా చెప్పాను. ఆయన ఉదయాన్నే చికెన్ తింటారు అన్నది అందరికీ తెలిసిందే. రామారావు గారి మీదున్న అంతులేని అభిమానంతోనే ఆ మాటలు నేను సరదాగా అన్నాను. మా నాన్న గారు, రామారావు గారికి మంచి అనుబంధం ఉంది. మా నాన్న గారికి రామారావు గారితో సినిమా చేసే ఛాన్స్ వచ్చినా చివరి నిమిషంలో ఎన్నికల వల్ల మిస్ అయింది. ఆయన నిబద్దత, క్రమశిక్షణను దగ్గర్నుండి చూశాను.

‘అగధ’ డిస్ట్రిబ్యూషన్ గురించి చెప్పండి?

‘అగధ’ని ముందు ఎవ్వరికీ ఇవ్వకూడదని అనుకున్నాం. ట్రైలర్ రిలీజ్ అయ్యాక చాలా మంది ఫోన్స్ చేశారు. కన్నడ నుంచి హోంబలే టీం సంప్రదించింది. గీతా ఆర్ట్స్, అన్నపూర్ణ స్టూడియో టీం నుంచి కొంత మంది వచ్చి సినిమాని చూశారు. ముందు ఇక్కడ సినిమాని రిలీజ్ చేసిన తర్వాత మిగతా భాషల్లో విడుదల చేయాలని అనుకుంటున్నాను. అన్ని భాషల్లో డబ్బింగ్ పనులు పూర్తయ్యాయి. అరవై రోజుల తర్వాతే ఓటీటీకి ఇస్తామని అన్నాను. ఆ డీల్ ఇంకా హోల్డ్‌లోనే ఉంది.

మీ హీరోలతో మీకున్న రిలేషన్ గురించి చెప్పండి?

నేను నా ఆర్టిస్టులందరితోనూ మంచి రిలేషన్ మెయింటైన్ చేస్తాను. ‘అగధ’ టీజర్, ట్రైలర్ చూసి మహేష్ బాబు గారు నాకు వాయిస్ మెసెజ్ చేశారు. ‘ఈ సారి కొడుతున్నారు సార్’ అని మహేష్ అన్నారు. ‘కొడుతున్నావ్ బావ’ అని ప్రభాస్ అన్నారు. త్రివిక్రమ్ షూటింగ్‌లో ఉండగానే వెంకటేష్‌ని కలిశాను. ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. నా హీరోల ఫ్యాన్స్ అంతా కూడా నాకు ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉన్నారు.

ఇకపై దర్శకుడిగానే కంటిన్యూ అవుతారా? లేక సినిమాల్ని నిర్మిస్తారా?

ఇప్పుడు నేను కథ, స్క్రీన్ ప్లే, రైటింగ్, మేకింగ్ మీద దృష్టి పెట్టాను. నేను ఇప్పుడు ఆర్థిక విషయాల జోలికి వెళ్లడం లేదు. ‘డర్టీ హరి’, ‘అగధ’ విషయంలో నా ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి మేమే నిర్మిస్తాం అని అన్నారు. అందుకే ఆర్థిక భారాన్ని నేను తగ్గించుకుని కథ మీద, రైటింగ్ మీద ఫోకస్ పెడుతున్నాను.

‘అగధ 2’ కథ రెడీగా ఉందా?

‘అగధ’ రిలీజ్ అయిన తర్వాత ప్రీక్వెలా? సీక్వెలా? అన్నది చెప్తాను. ఈ మూవీకి ఆ స్కోప్ అయితే ఉంది. ‘అగధ’ ఓ మిస్టిక్ డివైన్ థ్రిల్లర్ అని మాత్రం చెప్పగలను. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ‘అగధ’ ఉంటుంది.

## తెలంగాణ ట్రాన్స్ పోర్ట్, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఘనంగా “సర్దార్ సర్వాయి పాపన్న” సినిమా ట్రైలర్ లాంచ్




జన తెలంగాణ సినిమా

–డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ కు రాబోతున్న యానిమేషన్ మూవీ

బహుజన చక్రవర్తిగా కీర్తి పొందిన చారిత్రక వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర ఆధారంగా దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి రూపొందించిన మూవీ “సర్దార్ సర్వాయి పాపన్న”. ఈ సినిమాను వి.జి.మూవీ మేకర్స్ సమర్పిస్తోంది. దీపక్ న్యాతి నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు వహిస్తున్నారు. ఈ మూవీ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ ఆర్కే ఫిలింస్ ద్వారా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు తెలంగాణ ట్రాన్స్ పోర్ట్, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఈ చిత్ర ట్రైలర్ ను లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో

తెలంగాణ ట్రాన్స్ పోర్ట్, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ – బహుజనుల రాజ్యం నెలకొల్పాలి, మన రాజ్యం మనమే పరిపాలించుకోవాలని పోరాటం సాగించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. ఆయన కోటలను జయిస్తూ గోల్కొండ కోటదాకా వెళ్లిన ఆయన పోరాటం ఈ తరానికి స్ఫూర్తిగా నిలుస్తుంది. అలాంటి ధీరుడి చరిత్రతో వెంకటేష్ గౌడ్ సినిమా రూపొందించడం, ఆ సినిమాను రామకృష్ణ గౌడ్ గారు రిలీజ్ చేస్తుండటం సంతోషకరం. సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పుస్తకరూపంలోనూ వెంకటేష్ గౌడ్ తీసుకొస్తుండటం అభినందనీయం. ఈ విధంగా చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే ప్రయత్నం చేస్తున్నారు. సర్వాయి పాపన్న చరిత్ర భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలి. బహుజనులను ఏకం చేయడానికి సాధనంగా నిలవాలని కోరుకుంటున్నా. ఈ నెల 18న ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరిస్తున్నాం అన్నారు.

డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – మా సర్దార్ సర్వాయి పాపన్న సినిమా ట్రైలర్ ను మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం ఆనందంగా ఉంది. ఈ సినిమాను మా ఆర్కే ఫిలింస్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 21న సర్వాయి పాపన్న గారి 376వ జయంతి సందర్భంగా గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నాం. ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై సర్దార్ పాపన్న విగ్రహం పెట్టబోతుండటం కూడా ఆనందంగా ఉంది.మంత్రిర్యులు పొన్నం ప్రభాకర్ గారు అందుకు ఇనిషేటివ్ తీసుకున్నారు. వారి హుస్నాబాద్ ప్రాంతానికి కూడా సర్వాయి పాపన్న గారి పోరాటంతో సంబంధం ఉంది. బహుజనుల కోసం సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం అద్వితీయం. ఆ పోరాటానికి అద్దం పట్టే ఈ సినిమాను ప్రేక్షకులంతా ఆదరించాలని కోరుకుంటున్నా అన్నారు.

దర్శక నిర్మాత వెంకటేష్ గౌడ్ లింగంపల్లి మాట్లాడుతూ – అప్పటి ఔరంగాజేబ్ పాలనలో ఈ దక్కన్ ప్రాంతంలో భూస్వాములు, జాగీర్దార్లు, జమీందార్లు అధిక పన్ను వసూల్లతో ప్రజల్ని ఇబ్బందులు పెట్టేవారు. అలాంటి దోపిడీని ఎదురించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. అణగారిన వర్గాల నుంచి పుట్టిన ఈ ధీరుడు ఔరంగాజేబ్ పాలకులకు, నిజాం నవాబులకు ఎదురొడ్డి నిలిచి 30 ఏళ్లు స్వతంత్ర రాజుగా ప్రజాపాలన సాగించాడు. ఢిల్లీకే సవాల్ విసిరాడు. గోల్కొండను ఏడు నెలలు పరిపాలించి, వాళ్ల కుయుక్తులకు ఆత్మబలిదానం చేసుకున్నట్లు చరిత్ర వెల్లడిస్తోంది. ఈ వీరుడి చరిత్రను మా వీజీ మూవీ మేకర్ బ్యానర్ పై నా స్వీయ దర్శకత్వంలో రూపొందించాను. మా సినిమాను డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ గారు తన ఆర్కే ఫిలింస్ ద్వారా రిలీజ్ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ నెల 21న తప్పకుండా థియేటర్స్ లో చూడండి అన్నారు.

డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ మాట్లాడుతూ – సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల కోసం పోరాడిన వీరుడు. ఆయన జీవిత చరిత్రతో సినిమా రూపొందడం సంతోషంగా ఉంది. ఆర్కే ఫిలింస్ డిస్ట్రిబ్యూషన్ లో ఈ సినిమాను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా విడుదల చేయబోతున్నాం అన్నారు.

నిర్మాణ పర్యవేక్షకులు దీపక్ న్యాతి మాట్లాడుతూ – పాలకులు చేస్తున్న దోపిడీని అడ్డుకుని ప్రజల కోసం పోరాటం చేసిన నాయకుడు సర్దార్ సర్వాయి. బహుజనులను ఏకం చేసి తిరుగుబాటు సాగించాడు. ప్రజలకు పన్నుల భారం లేకుండా చేశాడు.ఆ ధీరుడిని చరిత్రను ఎంతో శ్రమకోర్చి మా వెంకటేష్ గౌడ్ తెరకెక్కించారు అన్నారు.

టెక్నీషియన్స్

------------------------

వీఎఫ్ఎక్స్, సూపర్ విజన్ – పి. శ్రీనివాస్
ఎడిటర్ – సతీష్ పెటేటి, మణి
సినిమాటోగ్రఫీ, విజువల్ డైరెక్షన్ – మిర్జాపురి సైమన్
లీడ్ ఏఐ విజువల్ డైరెక్టర్ – సురేష్ మల్ల
మ్యూజిక్ సూపర్ వైజర్, లిరిక్స్ – వెంకటేష్ గౌడ్ లింగంపల్లి
బ్యానర్ – వి.జి. మూవీ మేకర్స్
నిర్మాత, దర్శకత్వం – వెంకటేష్ గౌడ్ లింగంపల్లి
రిలీజ్ – ఆర్ కే ఫిలింస్ (డా.ప్రతాని రామకృష్ణ గౌడ్)
పీఆర్ఓ – చందు రమేష్

## నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) ఆధ్వర్యంలో పద్మశ్రీ మురళీమోహన్ కు ఘన సన్మానం






**-ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

జన తెలంగాణ సినిమా

నటుడిగా, నిర్మాతగా, ప్రజా నాయకుడిగా సుదీర్ఘ ప్రస్థానం కొనసాగిస్తున్నారు మురళీమోహన్. ఆయన సేవలను గుర్తించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రధానం చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) ఆయనను ఘనంగా సత్కరించింది. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో

నరెడ్కో ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి కొప్పుల మాట్లాడుతూ – ఏపీ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ను మురళీమోహన్ గారు స్థాపించి క్రమశిక్షణ గల అసోసియేషన్ గా తీర్చిదిద్దారు. అదే నరెడ్కోగా, ఇప్పుడు క్రెడాగా మారింది. నరెడ్కోలో నేను 2006లో జాయిన్ అయ్యాయ. 2009 నుంచి అసోసియేషన్ లో వివిధ బాధ్యతలు చేపట్టాను. మురళీమోహన్ గారు మా అసోసియేషన్ కు చేసిన దిశానిర్దేశాన్ని ఇప్పటికీ పాటిస్తున్నాం. నెలలో రెండు సార్లు సమావేశం అవుతాం. జాతీయ స్థాయిలో మన బిల్డర్ మంచి పేరు తెచ్చుకున్నారు. కోవిడ్ టైమ్ లో కూడా క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించుకున్నాం. ఇదంతా మురళీమోహన్ గారు సూచించిన మార్గం. పద్మశ్రీ అవార్డ్ పొందిన సందర్భంగా ఆయనను సత్కరించుకోవడం సంతోషంగా ఉంది. అన్నారు.

ఎమ్మెల్సీ భానుప్రసాద్ మాట్లాడుతూ – తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మన బిల్డర్స్ తమ భుజాలపై మోస్తున్నారు. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మీరంతా చాలా కీలకం. మిగతా ఏ రంగాలైనా మీ తర్వాతే. మురళీమోహన్ గారు స్థాపించిన రియల్ ఎస్టేట్ సంస్థలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఆయన వయసు పెరుగుతున్నా, మంచి ఆరోగ్యంతో ఉన్నారు. ఆయన విషయంలో ఏజ్ ఒక నెంబర్ అనుకోవచ్చు. మురళీమోహన్ గారి సమయపాలన, కమిట్ మెంట్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. అన్నారు.

ప్రముఖ బిల్డర్ డీఎస్ రావు మాట్లాడుతూ – మురళీమోహన్ గారికి పద్మశ్రీ అవార్డ్ సినిమాల వల్లే రాలేదు. ఆయన ఆర్ట్ అండ్ సోషల్ వర్క్ కు వచ్చింది. ఆయన ఎంతోమంది విద్యార్థులకు సాయం చేశారు, సపోర్ట్ గా నిలబడ్డారు. అలా సాయం పొందిన ఒక విద్యార్థి ఇటీవల మురళీమోహన్ గారికి పద్మశ్రీ వచ్చిన సందర్భంలో ఒక భావోద్వేగ లేఖ రాశారు. ఆ లెటర్ చదువుతుంటే ఎంతో ఎమోషనల్ అయ్యాను. మురళీమోహన్ గారికి ఈ రోజు జరుగుతున్న సత్కార కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. అన్నారు.

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ – ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. 1995లో ప్రారంభమైన నరెడ్కో ఇప్పుడు 350 మంది బిల్డర్స్ తో గొప్ప సంస్థగా ఎదిగింది. నిర్మాణరంగంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వామిగా ఈ సంస్థ నిలుస్తోంది. ఏటా ప్రాపర్టీ షో నిర్వహిస్తోంది. వ్యాపారమే కాదు సమాజం బాగుంటే అందరం బాగుంటామనే ఆలోచనతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మురళీమోహన్ గారు సినిమా, రాజకీయం, వ్యాపార రంగాల్లో విజయానికి మారుపేరుగా మారారు. ఆయన జీవితం ఎదగాలి అనుకునే ప్రతి ఒక్కరికి ఆదర్శం. కృషి పట్టుదల క్రమశిక్షణతో మురళీమోహన్ గారు ప్రతి రంగంలో విజయం సాధించారు. వ్యక్తిగతంగా మంచి మనసున్న వారు మురళీమోహన్. మన తెలుగు నేలపై పుట్టిన వ్యక్తి దేశ అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అందుకోవడం మనందరికీ గర్వకారణం. కృష్ణ గారు, మురళీమోహన్ గారి నటనను నేను అభిమానిస్తాను. ఈ వేదిక మీద మురళీమోహన్ గారిని కలవడం ఆనందంగా ఉంది. అన్నారు.

పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మురళీమోహన్ మాట్లాడుతూ – పద్మశ్రీ అవార్డ్ పొందిన తర్వాత ఎన్నో సత్కారాలు జరిగాయి. కానీ ఈ కార్యక్రమం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. వీళ్లంతా నా కుటుంబ సభ్యులు. పద్మశ్రీ అవార్డ్ వచ్చిన వెంటనే చాలా మంది ఫోన్ అభినందించారు. ఈ రోజు ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేశారు. శోభన్ బాబు గారు ఇచ్చిన సలహాతో నేను రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టాను. నా తమ్ముడు కిషోర్ ప్రతి సందర్భంలో నాకు తోడుగా నిలబడ్డాడు. అప్పట్లో రియల్ ఎస్టేట్ రంగం చాలా ఇబ్బందుల్లో అస్తవ్యస్తంగా ఉండేది. అమ్మిన భూమినే మళ్లీ మళ్లీ అమ్మేవారు. అలాంటివి జరగకుండా ఒక సంస్థను స్థాపించాలని నరెడ్కో ఏర్పాటుచేశాం. మన దగ్గరకు వచ్చే కస్టమర్ ని దేవుడిలా చూడాలని భావించాం. అదే స్ఫూర్తితో ఇప్పటికీ ఈ సంస్థ కొనసాగుతుండటం సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో మీరు మరింతగా ఎదగాలి. రాబోయే రోజుల్లో హైదరాబాద్ దేశంలోనే నెం.1 సిటీగా మారుతుంది. అలాగే అటు అమరావతి కొత్త రాజధాని అయినా పోటాపోటీగా ఎదగాలని కోరుకుంటున్నా. అన్నారు.

# ‘ఇరుముడి’.. శబరిమలతో సంబంధం లేదు: కథ చెప్పేసిన దర్శకుడు



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ ‘ఇరుముడి’. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.“ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదు” అని ఆయన పేర్కొన్నారు.“ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయి” అని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది



## ధనుష్ అభిమాన సంఘం నిర్ణయం.. తమిళనాట హాట్ టాపిక్

కోలీవుడ్ కథానాయకుడు ధనుష్ రాజకీయాల్లోకి రానున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఇటీవల తన అభిమానులకు పిలుపునివ్వడంతో ఈ ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో ధనుష్ అభిమాన సంఘం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ‘ఆల్ ఇండియా ధనుష్ ఫ్యాన్స్ అసోసియేషన్’.. తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా పరిధిలో ఐదు నియోజకవర్గాల్లో కొత్త సంక్షేమ సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని ఫ్యాన్ క్లబ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ధనుష్ సంక్షేమ సంఘం అఖిల భారత కార్యదర్శి బి. రాజా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం ఈ ప్రకటన తమిళనాడు రాజకీయల్లో హాట్ టాపిక్‌గా మారింది.సాధారణంగా తమిళనాడు రాజకీయాల్లో అభిమాన సంఘాలు క్షేత్రస్థాయిలో ప్రధాన భూమిక పోషిస్తాయి. గతంలో విజయ్ వంటి నటులు కూడా తమ రాజకీయ ప్రయాణానికి ముందు అభిమాన సంఘాల ద్వారానే నియోజకవర్గాల వారీగా బలమైన కేడర్‌ను నిర్మించుకున్నారు. ఇప్పుడు ధనుష్ కూడా అదే తరహాలో నియోజకవర్గాల వారీగా సంక్షేమ సంఘాల విస్తరణకు ఆదేశాలు ఇవ్వడంతో ఆయన త్వరలోనే పొలిటికల్ ఎంట్రీ ఇవ్వడం ఖాయమని వార్తలు వైరల్ అవుతున్నాయి.

## యదార్థ సంఘటనలతో ‘మేరంగి జంక్షన్’.. ఇంటెన్సివ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌తో వస్తున్న షకలక శంకర్!



యువన్ టూరింగ్ టాకీస్ పతాకం పై మాస్టర్ దివ్యాన్ష్ సమర్పణలో షకలక శంకర్,
సాహితీ దాసరి, వినీత కందాల, సంపత్, ప్రభాకర్, రాధా కోహినూర్ ముఖ్య తారాగణంతో శివ గణేష్ రచన దర్శకత్వం లో రవి కృష్ణ గొల్లు, రాజేష్ గంగునాయుని, పెద్దింటి మోహన రావు, చొక్కపు రాములమ్మ మరియు సీర గణపతి నాయుడు సంయుక్తంగా నిర్మిస్తున్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం “మేరంగి జంక్షన్”.
ఒక పాట మరియు ఒక ఫైట్ మినహా టాకీ షూటింగ్ పూర్తియింది. ప్రస్తుతానికి పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయ్యాయి.
ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ “ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో మేరంగి అనే ఊరిలో జరిగే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ కథే ఈ “మేరంగి జంక్షన్”. యదార్థ సంఘటనల సమాహారంగా తెరకెక్కిన ఈ చిత్రం, పూర్తి కొత్త తరహా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ల స్థాయిలో ప్రేక్షకులను అలరించేవిధంగా ఉంటుంది. షకలక శంకర్ ఏజెన్సీ ఏరియా లో పోలీస్ పాత్రలో తన నటవిశ్వరూపం చూపించబోతున్నారు.
మొదటి సీన్ నుండి క్లైమాక్స్ వరకు ఊహించని ట్విస్టులు, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో తెలుగు ప్రేక్షకులకు ఒక కొత్త థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించబోతోంది. ఒక పాట మరియు ఒక ఫైట్ మినహా 47 రోజుల్లో టాకీ మరియు రెండు పాటలు పూర్తిచేశాం. అజయ్ పట్నాయక్ సంగీతంలో మేరంగి జంక్షన్ టైటిల్ సాంగ్, నీల వేణి అనే మెలోడీ పాట ప్రేక్షకులను అలరిస్తుంది. అలాగే కిరణ్ చేబ్రోలు సినెమాటోగ్రాఫీ చిత్రానికి మంచి అస్సెస్ట్ ఆయుతుంది. 2026 చివరి మాసంలో చిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తునట్టు చిత్ర బృందం తెలిపింది.

బ్యానర్: యువన్ టూరింగ్ టాకీస్
సమర్పణ: మాస్టర్ దివ్యాన్ష్
చిత్రం పేరు: మేరంగి జంక్షన్
నటీనటులు: షకలక శంకర్, సాహితీ దాసరి, వినీత కందాల, సంపత్ కుమార్, ప్రభాకర్ చొక్కపు, రాధా కోహినూర్, తదితరులు
సంగీతం: అజయ్ పట్నాయక్
ఎడిటర్: పిజె రామ్
డి ఓ పి: కిరణ్ చేబ్రోలు
పి ఆర్ ఓ: పాల్ పవన్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కుమార్ చలమల
నిర్మాతలు: రవి కృష్ణ గొల్లు, రాజేష్ గంగునాయునీ, పెద్దింటి మోహన రావు, చొక్కపు రాములమ్మ సీర గణపతి నాయుడు
రచన, దర్శకత్వం: శివ గణేష్

## హాట్ టాపిక్‌గా మారిన ‘టాక్సిక్’ రన్‌టైమ్




ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ‘టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్’ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ‘టాక్సిక్’ రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం ఇక, ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

# తల్లిదండ్రుల్ని చూసుకోవడం కన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు: నాగార్జున



“అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా ‘పళ్ళ బురుసు’. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించింది” అన్నారు అక్కినేని నాగార్జున. ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే ‘పళ్ళ బురుసు’. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఇది ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మాత నాగార్జున మాట్లాడుతూ.. “అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం” అన్నారు. “కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది” అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.



## పాన్ ఇండియాగా ‘ఇంద్ర పుత్ర’

ఇటీవలే ‘చెన్నై లవ్‌స్టోరీ’తో ప్రేక్షకుల్ని పలకరించారు కిరణ్ అబ్బవరం. ఇప్పుడాయన హీరోగా ఓ పాన్ ఇండియా సినిమాని ప్రకటించారు. ‘ఇంద్రపుత్ర: ఫస్ట్ చాప్టర్’ పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్నారు. ఈ సినిమాని సోమవారం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రేరణ అరోరా మాట్లాడుతూ.. “మన పురాణాల్లో ధర్మానికి.. అధర్మానికి మధ్య జరిగే పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఇప్పటి ట్రెండ్‌కు తగిన మేకింగ్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నాం. దీనితో మేము ఓ సరికొత్త సినిమాటిక్ వరల్డ్‌ని సృష్టించబోతున్నాం. కిరణ్ ఇందులో ఓ శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. భాషలకు అతీతంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా దీన్ని ముస్తాబు చేయనున్నాం. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్టోబరు నుంచి రెగ్యులర్ చిత్రీకరణ మొదలవుతుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది” అన్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775